క్లుప్తంగా

జాతీయస్థాయిలో విద్యార్థి ప్రతిభ



జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన విద్యార్థి విష్ణువర్ధన్ నాయక్

చిలమత్తూరు: మండలంలోని ఎస్ఎస్‌వైవీఎస్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విష్ణువర్ధన్‌నాయక్ జంపింగ్ రోప్ పోటీల్లో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించినట్లు కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రజితం సాధించిన విష్ణు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకాన్ని సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి త్వరలో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా రజత ద్వార తోరణం ఆవిష్కరణ



రజత ద్వార తోరణాన్ని ఆవిష్కరిస్తున్న దాత ప్రమోద్‌నాథ్ కుటుంసభ్యులు

హిందూపురం: పట్టణంలోని పేట వేంకటరమణస్వామి దేవస్థానంలో గర్భాలయానికి రజత కవచ ద్వారం తోరణాన్ని ఘనంగా ఆవిష్కరించారు. శనివారం ఉదయం మూలవిరాట వేంకటరమణస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి అర్చనలు, పూజలు చేశారు. అనంతరం పల్లకీలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటరమణస్వామి ఉత్సవమూర్తులన కొలువదీర్చి ప్రాకారోత్సవం నిర్వహించారు. దాత ప్రమోద్‌నాథ్ కుటుంసభ్యుల సమక్షంలో రూ.20 లక్షల విలువగల 25 కేజీల వెండికవచ ద్వార తోరణాన్ని ఆవిష్కరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ నరసింహామూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ చంద్ర, కమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



రంజాన్ తోఫా కిట్లు అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల: రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జమియత్ ఉలమా ఏ హింద్ కమిటీ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా దాదాపు 600 కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. నాలుగు కేజీల బియ్యం, ఒక లీటర్ నూనె, కేజీ గోధుమ పిండి, కేజీ చక్కెర, సేమియా, ఉప్పు, నెయ్యి, మసాలా ప్యాకెట్లతో కిట్లను సంస్థ ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో జమియత్ ఉలామా ఏ హింద్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముజీబ్‌రహ్మాన్, మౌలానా షఫీవుల్లా, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం



విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన వాహనం

పెనుకొండ రూరల్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం అనంతపురం నుంచి అక్రమంగా ఆటోలో కర్ణాటకకు తరలిస్తున్న 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పెనుకొండ 44వ జాతీయ రహదారిపై కియా పోలీస్ స్టేషన్ ఎదురుగా పట్టుకున్నారు. అలాగే ధర్మవరం నుంచి అక్రమంగా టాటా సుమోలో తరలిస్తున్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు వాహనాలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. అనంతపురానికి చెందిన సురేష్, ధర్మవరానికి చెందిన శర్మాస్ వలిపై కియా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఎస్‌డిటీ ప్రభావతి తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

రొళ్ల: గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ కవిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అభివృద్ధి పథకాల పై చర్చించలేదు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రసాద్, వైస్ ఎంపీపీలు రత్నమ్మ, నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, ఈఓఆర్డీ క్రిష్టప్ప, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సన్నమ్మ, ఎంఈఓ-1 మోహన్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి



టీడీపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



హెచ్‌ఆర్ పాళ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

• అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిరరూరల్: జగనన్నతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని వైఎస్సార్‌సీపీ మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాయకులతో కలిసి శనివారం ఆమిదాలగొంది, ఛత్రం పంచాయతీల్లోని గ్రామాల్లో జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటి వద్ద అందరికీ మేలు చేసిన జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రజలు, మహిళలు చెప్పారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థికి మద్దతుగా ప్రజలు పాల్గొని అందరికీ మంచి చేసే జగనన్నను అదరించాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. తొలుత ఆంజనేయస్వామి, శనేశ్వరస్వామి,పాతప్పస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు సత్యనారాయణ, శ్రీరాములు, గిరి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు బీఎల్ రామకృష్ణ, నాగరాజుగౌడ్, నేత్రవతి,శాలిని, ఎంపీపీ కవిత, వైస్ ఎంపీపీ శ్రీరామరెడ్డి, జెడ్పీటీసీలు సరోజమ్మ, సర్పంచులు గీత, చిన్నయ్య, మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు హనుమంతరెడ్డి, రొళ్ల మాజీ కన్వీనర్లు డాక్టర్ శివప్రసాద్, తిమ్మప్ప, ఎంపీటీసీలు కామరాజు, హనుమంతరాయప్ప, మండల జేసీఎస్ కన్వీనర్లు తిమ్మప్ప, నాగేంద్రయాదవ్,రెడ్డి సంఘం నాయకుడు వెంకటరంగారెడ్డి, వివిధ కమిటీల సభ్యులు శ్రీనివాసరెడ్డి, శ్రీరామరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మంజు, రంగనాథ్, నరేష్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, నాగభూషణరెడ్డి, సంతోష్, తిప్పారెడ్డి, వెంకటేష్, శివ గంగప్ప,తిప్పేస్వామి,తిమ్మరాజు,శివకుమార్, శేషాద్రి, రుద్రప్ప పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పాలన మళ్లీ కావాలి

మడకశిరరూరల్: జగనన్న సంక్షేమ పాలన మళ్లీ కావాలని టీడీపీ, జనసేన, కాంగ్రెస్‌ని వీడి వైఎస్సార్‌సీపీలోకి జోరుగా చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. ఆమిదాలగొందిలో శనివారం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. హెచ్‌ఆర్ పాళ్యంలో టీడీపీని వీడి హనుమంతరాయప్ప అనుచరులతో, ఏఆర్‌రొప్పంలో హనుమంతప్ప, వెంకటస్వామి వారి అనుచలతో కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమష్టిగా పని చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు.మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకోవడానికి సైనికుల పని చేస్తామని పార్టీలోకి చేరిన వారు తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రంగేగౌడ్, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి,రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, మాజీ కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, మండల కమిటీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, రొళ్ల జెడ్పీటీసీ అనంతరాజు, వివిధ కమిటీల సభ్యులు ఆమిదాలగొంది శ్రీనివాసరెడ్డి, శ్రీరామరెడ్డి, ఎంపీపీ కవిత, సర్పంచ్ గీత నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



లేపాక్షిలో ఓటు అడుగుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక. చిత్రంలో మధుమతిరెడ్డి

హిందూపురం/లేపాక్షి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎన్. దీపిక అన్నారు. శనివారం సాయంత్రం హిందూపురం మండలంలోని బీరేపల్లి పంచాయతీలోని బీరేపల్లి, పెద్దగుడ్డంపల్లి, చిన్న గుడ్డంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డితో కలసి ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి దీపిక మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకు రావాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆర్‌బీకేలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు నిర్మించి సంక్షేమ సుస్థిర పాలన అందించారన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపూరిత హామిలిచ్చే టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఓటువేసిన ప్రజల కళ్లకు కూడా కనిపించని బాలకృష్ణను నమ్మి మోసపోవద్దన్నారు.

సినిమా డైలాగులకు మోసపోవద్దు

ప్రజలు గుర్తు వచ్చినప్పుడు అలా వచ్చి ఇలా చేతులూపి వెళ్లి పోయే నాయకులను నమ్మకండి.. ఏసమయైనా పిలిస్తే పలికే వాళ్లను ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక అన్నారు. సంక్షేమం మీ ఇంటి ముగింటకు అందించే జనగన్న పాలనకు మరోసారి అవకాశమివ్వాలన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఒక్క అవకాశమిచ్చి గెలిపిస్తే హిందూపురం రూపురేఖలు మారుస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, అశ్వర్థ నారాయణరెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాము, మహేంద్రనాథ్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గిరి, నరేంద్ర, అప్పిరెడ్డి, రామకృష్ణా, రాజారెడ్డి, వేణుగోపాల్, కౌన్సిలర్లు శివ, ఆసీఫ్‌వుల్లా, నాయకులు శ్రీరాంరెడ్డి, ఇలియాజ్, సోమశేఖరెడ్డి, తిమ్మిరెడ్డి, లోకేష్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



బీరేపల్లిలో ప్రచారం చేస్తున్న హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎన్ దీపిక

» లేపాక్షి మండలంలోని బిసలమానేపల్లి, రాజీవ్ కాలనీ, వెంకటాపురం, ఓబుళాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలందరికి అందిన తీరు వివరిస్తూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు దీపిక, శాంతమ్మకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, లీలావతి, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యమ్మ, లేపాక్షి, పులమతి, కోడిపల్లి సర్పంచ్‌లు ఆదినారాయణ, అశ్వత్తనారాయణ, మంజునాథ్, నాయకులు ప్రసాద్, గోపాలప్ప, రెడ్డెప్ప, చంద్రశేఖర్, మూర్తి, చలపతి, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి



రొద్దం మండలం రాచూరులో పర్యటిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

రొద్దం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం సాయంత్రం నుంచి రాత్రి 9 గంటల వరకూ మండల పరిధిలోని రాచూరు, రాగిమేకులపల్లి, ఆర్‌ఎల్ కొత్తూరు తదితర గ్రామాల్లో మంత్రి పర్యటించారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమైనా ఈ స్థాయిలో ప్రజల గురించి ఆలోచించిందా? అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులందరూ ప్రజలతో మమేకమైనట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడానికి అందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పరామర్శ..

రాచూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మేకల వెంకారెడ్డి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు గొల్ల పద్మావతి, నారనాగేపల్లి సర్పంచ్ నాగార్జున, బూచెర్ల సర్పంచ్ సోమిరెడ్డి, లోచెర్ల సర్పంచ్ గంగాధర్, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, జేసీఎస్ కన్వీనర్ చిలకల రవి, నాయకులు అక్కులప్ప, ఎన్ నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, కేపీ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణరెడ్డి, నరసింహులు, వినయ్‌రెడ్డి, రాజారెడ్డి, మారుతిరెడ్డి, నాగేంద్రప్ప, రాజ్‌గోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ బైక్ ర్యాలీ

అమరాపురం/ గుడిబండ/ అగళి: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు అమరాపురం, గుడిబండ, అగళి మండల కన్వీనర్లు త్రిలోక్‌నాథ్, డీఎల్ యంజారేగౌడ్, స్టుడియో శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 8 గంటలకు మడకశిరలోని పావగడ రోడ్డులో ఉన్న శివాలయం నుంచి ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చరణ్‌రెడ్డి

పరిగి: మండలంలోని శ్రీరంగరాజుపల్లి పంచాయతీ పరిధిలోని ముల్లమోతుకపల్లిలో 20 కుటుంబాలకు చెందిన యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం గ్రామానికి వచ్చిన చరణ్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వైస్ ఎంపీపీ వేదవతి ఆధ్వర్యంలో బెంగళూరులోని సాఫ్ట్‌వేర్, వివిధ ఉద్యోగాలు చేస్తున్న యువకులు పార్టీలో చేరగా చరణ్‌రెడ్డి వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. మరోసారి జగనన్నను సీఎంగా చేయాలన్న లక్ష్యంతో తామంతా అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో నవీన్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, వికాస్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి, జయసూర్యరెడ్డి, మనోహర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయ్‌సింహా, గోకుల్‌రెడ్డి, భరత్‌రెడ్డి, సూర్యారెడ్డి, విజయ్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, వంశీకృష్ణా, అశ్వర్థప్ప, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లక్క, వైస్ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ నరసింహామూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, మాజీ కన్వీనర్ జయరాం, స్థానిక నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రొద్దంలో రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

రొద్దం: మండల పరిధిలో నారనాగేపల్లిలో పని చేస్తున్న గ్రామ వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కేశవరెడ్డికి సమర్పించారు. చంద్రబాబు తమపై చేసిన కుట్రలను తిప్పికొడతామని స్పష్టం చేశారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధమన్నారు.

సచివాలయానికి తాళం

పెనుకొండ రూరల్: చంద్రబాబు నిర్వాకంతో సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం మండలంలోని నాగలూరు సచివాలయానికి తాళం వేయడంతో సేవల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పంచాయతీ సెక్రటరీ రాజు మాట్లాడుతూ.. తాను డీఎల్‌డీఓ కార్యాలయానికి డిప్యుటేషన్‌పై వెళ్లినట్లు తెలిపారు. అగ్రికల్చర్, డిజిటల్ అసిస్టెంట్లు ఎన్నికల విధుల కోసం శిక్షణకు వెళ్లారని పేర్కొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ ట్రైనింగ్, సర్వేయర్ రీ సర్వే పనుల నిమిత్తం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ పింఛన్లు పంపిణీకి, ఏఎన్‌ఎం ఫీల్డ్ పనుల నిమిత్తం వెళ్లడంతో సచివాలయానికి తాళం వేశామని చెప్పారు.

చలివేంద్రం ఏర్పాటు

రొద్దం: మండల కేంద్రంలోని హిందూపురం-కలిపి ప్రధాన రహదారి పక్కన కాలవకట్టపై గరుడ వినాయక సేవాసంఘం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు మండుతున్న తరుణంలో వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వినాయక సేవాసంఘం సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గడుర వినాయక సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కర్యదర్శి చంద్రశేఖర్, కార్యనిర్వాహకులు సాయి నరేంద్ర, సాయి కిరణ్, నాగార్జున, కిర్తికుమార్, చరణ్‌కుమార్, చందు, సతీష్, జగదీశ్, మహేష్, బాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కంచిసముద్రంలో ప్రచారం

లేపాక్షి: మండలంలోని కంచిసముద్రం పంచాయతీ పరిధిలోని కంచిసముద్రం, మామిడిమాకులపల్లి, బయన్నపల్లి, మద్దిపి, బసవనపల్లి గ్రామాల్లో ఉదయం 7 గంటలకు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి శనివారం తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక హాజరవుతారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

అమరాపురం: మండల కేంద్రంలోని పాత మసీదులో చోళమాంబ దేవి ఆలయ కమిటీ సభ్యులు ఇఫార్త్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లింలు మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చోళమాంబ దేవి ఆలయ కమిటీ సభ్యులు ఉపవాస దీక్ష విరమించిన ముస్లింలకు ఇఫ్తార్ విందు వడ్డించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, సభ్యులు కృష్ణమూర్తి, గొంచికారు, శానోబోగరు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

మడకశిరరూరల్: బుళ్లసముద్రం, వద్రపాళ్యం వద్ద శనివారం రాత్రి వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాదాల్లో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బుళ్లసముద్రం సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడడంతో తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కల్లుమర్రి నుంచి ఆటోలో ఏఆర్ రొప్పం గ్రామంలో భజన కార్యక్రమానికి వస్తుండగా చీపులేటి వద్ద మడకశిర నుంచి అటు వైపు వెళుతున్న ఐచర్ వాహనం, ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటోలో ఉన్న ఓబుళమ్మ, సన్నమ్మ, రత్నమ్మ, నాగప్పతో పాటు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108లో క్షతగాత్రులను మడకశిర ఆసుపత్రికి తరలించారు. ఒకరిని హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు.

శనిత్రయోదశి ప్రత్యేక పూజలు



అలంకరణలో డీఆర్ కాలనీలోని మూలవిరాట్

హిందూపురం: శని త్రయోదశిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని శనీశ్వరస్వామి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక డీబీ కాలనీ, బెంగళూరు రోడ్డు హౌసింగ్‌బోర్డు శనేశ్వర ఆలయాల్లో ఉదయం మూలవిరాట్ శనీశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి తిలతైలాభిషేకాలు చేసి విశేష అలంకరణతో అర్చనలు పూజలు చేపట్టారు. ఈసందర్భంగా భక్తులకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామికి తిల తైలాభిషేకాలు, అర్చనలు, నవగ్రహ శాంతిపూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో తిల తైలా దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జ్యేష్టాదేవి సమేత శనేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో కొలువుదీర్చి ప్రాకారోత్సవం నిర్వహించి మంగళ హరతులిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

క్రమశిక్షణతో చదువుకోండి

పెనుకొండ: పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ శాంతలక్ష్మి మట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టంపై వివరించారు. ఆడపిల్లలకు ఏ సమస్య ఎదురైనా 1098 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. బాల్యవివాహాలకు విద్యార్థినులు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, అనూరాధ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రేతల అరెస్ట్

కదిరి టౌన్: కుటాగుళ్ల గ్రామ సమీపంలో నాటుసారా విక్రయిస్తున్న నలుగురిని సెబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 120 లీటర్ల నాటుసారా, 2 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

వేసవి తాపానికి చేపల మృత్యువాత

పావగడ: కన్మేడి గ్రామం లోని 80 ఎకరాల విస్తీర్ణం కలిగిన వడసలమ్మ చెరువులో వేసవి తాపానికి లక్షలాది చేపలు ఊపిరాడక మృత్యువాత పడ్డాయి. గతేడాది కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండటంతో స్థానిక మత్స్యశాఖ అనుమతితో కొందరు చేపలు వదిలారు. అయితే ఈ ఏడాది వర్షాలు కురవక పోవడం, ఎండలు తీవ్రస్థాయిలో పెరిగి చెరువులో నీరు ఇంకిపోయి చేపలు మృత్యువాత పడ్డాయి.

వాహనాల తనిఖీ



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

సోమందేపల్లి: మండల కేంద్రంలోని నక్కల గుట్ట కాలనీ వద్ద శనివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు రవాణాను అరికట్టడానికి గట్టి చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. బీఎస్ఎఫ్ జవాన్లతో సోదాలు నిర్వహించారు. అనుమానిత కార్లు బస్సులను విస్తృతంగా తనిఖీ చేశారు.

నీరావరి యోజనకే తొలి ప్రాధాన్యత



గోవింద కారజోళ ను సన్మానిస్తున్న దృశ్యం

పావగడ: తనను చిత్రదుర్గం ఎంపీగా గెలిపిస్తే నీరావరి యోజనకే తొలి ప్రాధాన్యత కల్పిస్తానని బీజేపీ, జేడీఎస్ ఉమ్మడి అభ్యర్థి గోవింద కారజోళ తెలిపారు. స్థానిక ఎస్ఎస్‌కే రంగ మందిరంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. పావగడ ప్రాంతానికి నదీ జలాలు తరలించి తాగు, సాగు నీటి సమస్య తీరుస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తనవిగా చెప్పుకుంటోందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై కాంగ్రెస్ అనవసరపు రాద్ధాంతం చేస్తోందని అయితే భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే తిమ్మారాయప్ప మాట్లాడుతూ ఈ నెల 26న జరిగే చిత్రదుర్గం లోక్ సభ ఎన్నికల్లో గోవింద కారజోళను గెలిపించాలని ఓటర్లకు సూచించారు. కేంద్ర సహాయ మంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్సీ తిప్పేస్వామి, చిత్ర దుర్గం మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, జేడీఎస్ నాయకులు తిమ్మారెడ్డి, ఆర్సీ అంజినప్ప, ఎస్ఏ ఈరణ్ణ, సొగడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టాలి’

హిందూపురం టౌన్: విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు దోపిడీ ప్రారంభించాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి అన్నారు. శనివారం పట్టణంలోని బీసీ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా కరపత్రాలు ఆవిష్కరించారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించుకోకుండా ఇష్టారాజ్యంగా విద్యార్థులను జాయినింగ్ చేసుకుని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ విద్యాలయాల్లో మంచినీరు, టాయిలెట్ సదుపాయాలు, మౌలిక వసతులు ఏ మాత్రం లేవన్నారు. విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, జస్వంత్, పవన్, ఉదయ్, హేమంత్, సంతోష్, సురేష్, ధనుష్, తిరుమలేష్, రఘు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.